Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కొలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 302 విశాఖపట్నం, 20 సెప్టెంబరు 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## శివపదం ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పిఠాపురం కోలనీలోని కళాభారతి ఆడిటోరియంలో బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మచే విరచిత శివపదం పద్య సంకీర్తన కార్యక్రమం గురువారం సాయంత్రం ప్రారంభమైంది. శుక్ర, శనివారాలలో కూడా సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించబడే ఈ కార్యక్రమానికి కళాభారతి యాజమాన్యం ఆతిథ్యం ఇవ్వగా ఋషిపీఠం విశాఖపట్నం శాఖ నిర్వాహకులు కందాళ గాయత్రి, వేంకట సత్య శ్యామల నేతృత్వంలో సత్సంఘం సభ్యులు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మతో బాటుగా కళాభారతి అధ్యక్షులు ఎం.ఎస్.ఎన్. రాజు, కళాభారతి కార్యదర్శి రాంబాబు, కె.వి.ఎస్. శ్యామ్, అన్నంరాజు సత్యనారాయణ మూర్తి తదితర పెద్దలు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఎటువంటి ఆర్భాటాలకు తావివ్వకుండా పూర్తిస్థాయి ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా వేదికను తీర్చిదిద్దారు. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ తన ప్రారంభోపన్యాసంలో శివపదముల రచన, గానం, గాయనీమణులు తదితర వివరములను తెలియజేస్తూ పరమశివుని ధ్యానించేవారికి సులభతరంగా ఉండేలా కొన్ని పద్యాలను రచించాలనే ఆధ్యాత్మిక ప్రేరణ లభించడంతో శివపదం పేరుతో కొన్ని పద్యాలు రచించామని, వాటిని సంగీతపరంగా కొందరు సంగీత విద్వాంసులు స్వరపరచగా ఈ గేయాలాపనకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని, ఇదే కళాభారతి ప్రాంగణంలోను, దేశంలోని వివిధ ప్రాంతాలలోను, విదేశాలలో సైతం శివపదం పద్యాలకు గాత్రం, నృత్యం కూడా జోడించి కళాకారులు చేస్తున్న ప్రదర్శనలకు విశేషమైన ఆదరణ లభిస్తోందని అన్నారు. అనంతరం వారి వ్యాఖ్యానంతో బాటుగా తెన్నేటి సోదరీమణులు మరియు ఓలేటి సోదరీమణులు శివపదాలను రాగయుక్తంగా బృందగానం చేసి సభికులను అలరించారు. యావత్ సభాప్రాంగణం శివనామ స్మరణతో, ఆధ్యాత్మిక అనుభూతితో పరవశించింది.

## కశ్మీర్ యువత చేతుల్లో ఇక రాళ్లు ఉండవు: మోదీ



**శ్రీనగర్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మూడు పార్టీలు తమ సొంత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. వారి స్వార్థం కారణంగా కశ్మీరీ ప్రజలకు పెను నష్టం వాటిల్లిందన్నారు.

"1980ల్లో ఏం జరిగిందో మర్చిపోయారా? ఆ మూడు పార్టీలు (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) జమ్మూకశ్మీర్‌ను వారి సొంత సామ్రాజ్యంగా భావించాయి. ఆ మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) వారు కాకుండా ఇంకెవర్నీ రాజకీయాల్లోకి రానిచ్చేవారు కాదు. విద్యకు దూరమైన మన యువత చేతిలో వారు రాళ్లు పెట్టారు. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతాం" అని మోదీ అన్నారు.

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన తొలి విడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవ్వడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కాదు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ

(మిగతా 2లో)

## పాకిస్థాన్, కాంగ్రెస్ ఒక తాను ముక్కలే: అమిత్ షా



**ఢిల్లీ:** ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వానిది కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిది ఒకే మాటని పాక్ రక్షణశాఖ మంత్రి ఖావాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి మరోసారి తేటతెల్లమైందని విమర్శించారు. పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఎప్పుడూ ఒకే గొంతుక వినిపిస్తాయనడానికి ఇదో నిదర్శనమన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో హస్తం పార్టీ చేతులు కలుపుతుందని ఆరోపించారు.

"ఆర్టికల్ 370, 35ఏల పునరుద్ధరణ విషయంలో పాకిస్థాన్ రక్షణ మంత్రి వ్యాఖ్యలతో కాంగ్రెస్, జేకేఎన్‌సీ వైఖరి మరోసారి బయటపడింది. పాకిస్థాన్, కాంగ్రెస్‌కు ఒకే విధమైన ఉద్దేశాలు, ఒకే అజెండాలున్నాయని ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసింది. దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తూ, భారత వ్యతిరేక శక్తులకు రాహుల్ గాంధీ అండగా నిలుస్తున్నారు. కొన్నేళ్లుగా ఇలాగే వ్యవహరిస్తున్నారు" అని పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై వైమానిక లేదా సర్జికల్ స్ట్రైక్స్‌కు ఆధారాలు చూపించాలని అడగడం, భారత సైన్యంపై ఆయన అభ్యంతరకర విషయాలు మాట్లాడటం చూస్తుంటే పాకిస్థాన్-కాంగ్రెస్‌ల గొంతుక ఒక్కటేనని అర్థమవుతోందని దుయ్యబట్టారు.

(మిగతా 2లో)

## జగన్.. ఫిష్ ఆంధ్రను ఫినిష్ చేశారు: కొల్లు రవీంద్ర



**పామర్రు:** కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దలిలో ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీని ఆక్వా హబ్‌గా మారుద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు వెళ్దామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీడ్, ఫీడ్ విషయంలోనూ జగన్ వేధింపులకు గురి చేశారని మండిపడ్డారు. జే ట్యాక్స్ బాదుడుతో ఆక్వా రంగం సర్వనాశనమైందని, ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య రంగాన్ని జగన్ ఫినిష్ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## 37 వేల తీర్పులను హిందీలోకి అనువదించాం: సీజేఐ



**ఢిల్లీ:** స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సుప్రీం కోర్టు వెలువరించిన వాటిలో దాదాపు 37 వేల తీర్పులను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా వెల్లడించారు. వివిధ భారతీయ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

సుప్రీం ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల్లో ఎక్కువగా హిందీలోకి అనువదించగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళం ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసు

(మిగతా 2లో)

## ఘనంగా ప్రారంభమైన 19వ దివ్య కళా మేళా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్టణం ఆంధ్ర విశ్వకళాపరిషత్ మెరైన్ మైదానంలో 11 రోజుల పాటు నిర్వహించనున్న 19వ దివ్య కళా మేళా గురువారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమయ్యింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను ప్రారంభించారు. దేశంలోని 20 రాష్ట్రాల నుంచి 100 మంది కళాకారులు హాజరై ఆహార, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, వజ్రాభరణాలు, పరికరాలు, దుస్తులు తదితరల ఉత్పత్తులను ప్రదర్శించారు.

(మిగతా 2లో)

## సఫాయి మిత్ర కార్మికులకు కేంద్ర మంత్రి చే జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందజేత




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సఫాయిమిత్ర కార్మికుల సంక్షేమం, ఆరోగ్యమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జోన్ 3 లాసన్స్ బే కాలనీ ఎం.ఎస్.ఎఫ్-3 లో జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి సఫాయిమిత్ర కార్మికులకు జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సఫాయిమిత్ర కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సఫాయిమిత్ర కార్మికులు భూగర్భ డ్రైనేజీలో దిగి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవలసి వస్తుందని అందుకు ఏ ఒక్క సఫాయిమిత్ర కార్మికుడు మ్యాన్ హోల్ లో దిగకుండా వారి కొరకు నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులకు స్వచ్ఛత ఉజ్వల యోజన పథకం కింద ప్రత్యేకమైన రెండు జెసిబి వాహనాలను, నమస్తే అనే కార్యక్రమం కింద సఫాయిమిత్ర కార్మికులకు పని ముట్లను అందించడం జరిగిందన్నారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ సఫాయిమిత్ర కార్మికులకు భూగర్భ డ్రైనేజీలో దిగి పని చేయకుండా ప్రత్యేకమైన వాహనాలను జీవీఎంసీ సమకూర్చిందని, ఇప్పటికే జీవీఎంసీ 15 వాహనాలను సఫాయి కార్మికులకు అందించిందని, ఒక్కొక్క వాహనం ఐదు మంది కార్మికులకు గ్రూపుగా కలసి వాహనాలను వినియోగించడం జరుగుతుందన్నారు. ఆ వాహనాల ద్వారా వచ్చిన అద్దె వారి కుటుంబ అవసరలకు ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని ఒక సంజీవినిలా స్వచ్ఛ భారత్ మిషన్ రూపొందించిందన్నారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత నేపథ్యంగా స్వచ్ఛతా కీ భాగీదారీ,

(మిగతా 2లో)

## మహాలయ పక్షాలు పూర్తి విశ్లేషణ

19.9.2024 నుంచి 02.10.2024 వరకు మహాలయ పక్షాలు.

భాద్రపద బహుళ పాడ్యమి నుంచి భాద్రపద అమవాస్య వరకు మధ్యనున్న పదిహేను రోజులు మహాలయ పక్షములు అంటారు.

మరణించిన తండ్రి , తాత , ముత్తాతలను తలచుకుని పుత్రులు నిర్వహించే శ్రాద్ధ తర్పణ , పిండప్రదానాది పితృయజ్ఞ విధులన్నీ జరుపుకోవడానికి నిర్దేశించబడిన ఈ పదున్కొదు రోజులనే మహాలయ పక్షాలు అంటారు. వీటినే పితృపక్షము అనీ అపరపక్షములనీ కూడా అంటారు. మరణించిన మన పితృదేవతలకు భక్తిగా ఆహారాన్ని అందించి , వారి ఆకలి తీర్చడమే ఈ మహాలయ పక్షముల ముఖ్యోద్దేశము.

**పితృదేవతలకు.... ఆకలా...?**

అనే సందేహం కలుగవచ్చు. ఈ కనిపించే సకల చరాచర జగత్తు మొత్తం ఆకలి అనబడే సూత్రం మీదనే నడుస్తోంది.

అన్నాద్భవంతి భూతాని పర్జన్యాదన్న సంభవః
యజ్ఞాద్భవతి పర్జన్యో యజ్ఞఃకర్మ సముద్భవః

అన్నం వలన ప్రాణికోటి జన్మిస్తుంది. వర్షం వలన అన్నం లభిస్తుంది. యజ్ఞం వలన వర్షం కురుస్తుంది. ఆ యజ్ఞం కర్మ వలననే సాధ్యమౌతుంది. అంటే... అన్నం దొరకాలంటే మేఘాలు వర్షించాలి. మేఘాలు వర్షించాలంటే... దేవతలు కరుణించాలి. దేవతలు కరుణించాలంటే వారి ఆకలి తీరాలి. వారి ఆకలి తీరాలంటే యజ్ఞాల ద్వారా వారి వారి హవిర్భాగాలు వారికి అందజేయాలి. ఎందుకు ఇంత తతంగం అని అడగొచ్చు.

మరణించిన ప్రాణి ఆత్మ రూపంలో పితృలోకంలో ఉంటుంది. ఆ ఆత్మ తన పూర్వకర్మానుభవం కోసం తిరిగి ఈ భూమిమీద జీవాత్మగా అవతరించడానికి ... అన్నాన్ని ఆశ్రయించి , తద్వారా పురుష ప్రాణి దేహంలో ప్రవేశించి , శుక్ల కణముగా రూపొంది , స్త్రీ గర్భకోశంలో ప్రవేశించి , శిశువుగా రూపాంతరం చెంది ఈ భూమి మీదకు వస్తుంది.

మరణించిన మన పితరులకు మోక్షం కలగాలంటే కర్మ పరిపక్వం కావాలి. అలా జరగాలంటే...

పితృదేవతలు దేహధారణ చేసి ఈ లోకంలోకి రావాలి. అలా రావాలంటే వారికి అన్నాన్ని అందించాలి. అది రక్తం పంచుకు పుట్టిన పుత్రులే అందించాలి. అప్పుడే వారికి పితృఋణం తీరుతుంది. ఋణం తీరడమే మోక్షం అంటే. ఎవరికైనా ఇంతే..

**తద్దినాలు పెడుతున్నాం కదా... మహాలయ పక్షాలు పెట్టాలా?**

అనే సందేహం తిరిగి కలుగవచ్చు. మరణించిన తండ్రి తిథినాడు పుత్రుడు తద్దినం పెట్టడం హిందూ సాంప్రదాయంలో అనాది నుంచి వస్తున్న ఆచారం. పితృతిథినాడు పుత్రుడు తన తండ్రి , తాత , ముత్తాతలను తలచుకుని పితృయజ్ఞాన్ని నిర్వహిస్తాడు. మరి పుత్రులు లేనివారి సంగతి ఏమి ? వారి గతి అధోగతేనా ? అంటే కాదు. అంటుంది శాస్త్రం. మన కుటుంబాలలో ఏ కారణం చేతనో పెళ్ళికాని సోదర , సోదరీలు మరణించి ఉండవచ్చు. లేదా పెళ్ళయినా సంతానం కలుగని దంపతులు మరణించి ఉండవచ్చు. లేదా ప్రమాదాల్లో మరణించిన చిన్న పిల్లలు ఉండవచ్చు. లేదా యుద్ధాలలో కానీ , శిక్షల ద్వారా కానీ , ఆత్మహత్యల ద్వారాకానీ , ప్రకృతి వైపరీత్యాల (భూకంపాలు , వరదలు)ద్వారా కాని గుర్తు తెలియక మరణించి ఉండవచ్చు. అటువంటి వారందరికి కూడా తిలోదకాలిచ్చి వారిని ఊర్థ్వలోకాలకు పంపడం కోసం ఈ మహాలయ పక్షాలు నిర్దేశించబడ్డాయి. పితృతిథి నాడు మూడు తరాల వారికి (తండ్రి , తాత , ముత్తాత) మాత్రమే తిలోదకాలతో పిండప్రదానం ఇవ్వబడుతుంది. కానీ ఈ మహాలయ పక్షాలు , పదిహేను రోజులు వంశంలో మరణించిన వారందరికీ మాత్రమే కాక , పుత్రులు లేని గురువులకు (గురువు కూడా తండ్రితో సమానం) స్నేహితులకు కూడా తిలోదకాలతో , పిండప్రదానం ఇచ్చే అర్హత , అధికారం ఉంది. దీనినే లిసర్వకారుణ్య తర్పణ విధిలి అంటారు. ఏ కారణం చేతన్కైనా తద్దినం పెట్టలేని పరిస్థితి ఏర్పడి , తద్దినం , పెట్టకపోతే ఆ తద్దినం పెట్టని దోషం మహాలయం పెట్టడం వలన పోతుంది. పితృయజ్ఞం చేసిన వారసునికి సకల ఐశ్వర్యాలు కలగాలనీ .... పిల్లపాపలతో ఆనందంగా ఉండాలనీ దీవిస్తారు.

**మహాలయ పక్షాలు ఎలా పెట్టాలి?**

సాధారణంగా తండ్రి చనిపోయిన తిథినాడు మహాలయం పెట్టడం ఉత్తమం. ఏ కారణం చేతనైనా అలా పెట్టడం వీలుకాని పరిస్థితిలో మహాలయ అమావాస్యనాడు పెట్టడం ప్రశస్తం. దీనినే సర్వ పితృ అమావాస్య అంటారు. ఈ రోజునే మరణించిన బంధువులందరికీ... వారి వారి తిథులతో సంబంధం లేకుండా మహాలయం పెట్టాలి.

క్రిందటి సంవత్సరం చనిపోయిన వారికి భరణి లేక భరణి పంచమి తిథులలో అనగా మహాలయ పక్షాలు మొదలైన 4 లేక 5వ రోజున మహాలయం పెట్టాలి.

భార్య మరణించిన వాడు అవిధవ నవమినాడు అనగా తొమ్మిదవ రోజున మహాలయం పెట్టాలి. ఆ రోజున సుమంగళిగా మరణించిన తన భార్యను తలచుకుని ఒక సుమంగళికి భోజనం పెట్టి , పసుపు , కుంకుమ , గాజులు , పూవులు , చీర , పెట్టి సత్కరించి పంపాలి.

**చిన్న పిల్లలు చనిపోతే...**

వారికి పన్నెండవ రోజున మహాలయం పెట్టాలి. చిన్న పిల్లలు అంటే ఉపనయన వయస్సు (పది సంవత్సరములు) దాటనివారు. ఒకవేళ పది సంవత్సరముల వయస్సు లోపే ఉపనయనము జరిగి ఉంటే...

(మిగతా 2లో)

# నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా లక్షల మంది ఖాదీ కళాకారులకు, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ బహుమతులు

**విజయవాడ, (పిఐబీ):** అక్టోబర్ 2, 2024 నుంచి అమలయ్యేలా , స్పిన్నర్లకు 25 శాతం , నేత కార్మికుల వేతనాలు 7 శాతం పెరుగుతాయని ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ ప్రకటన.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ KVIC - ప్రారంభించిన 'సైలై సమృద్ధి యోజన', ప్రారంభమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ.

ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ లో ఏర్పాటు చేసిన స్మారక చరఖా తరహాలో, పోర్‌బందర్‌లోని అస్మావతి నదీతీరంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ సంకేతమైన చరఖా ఆవిష్కరణ .

దేశవ్యాప్తంగా 3,911 మంది లబ్ధిదారుల ఖాతాలకు రూ. 101 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీ పంపిణీబీ కొత్తగా 43,021 మందికి లభించిన ఉపాధి.

KVIC ఛైర్మన్ చే వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా PMEGP - 1100 కొత్త యూనిట్ల ప్రారంభం.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని, మూడవ సారి మోదీ ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖాదీ , గ్రామీణ పరిశ్రమల కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పూజ్యబాపూజీ జన్మస్థలమైన పోర్‌బందర్‌లోని అస్మావతి నదీతీరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్షలాది మంది ఖాదీ కళాకారులకు బహుమతిని అందించింది. స్పిన్నర్ల వేతనాన్ని 25 శాతం మేర, చేనేత కార్మికుల వేతనాల్లో 7 శాతం పెంచుతున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. పెంచిన వేతనాలు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నాడు అక్టోబర్ 2, 2024 నుంచి అమలులోకి వస్తాయి. ఈ సందర్భంగా అస్మావతి రివర్ ఫ్రంట్‌లో ఏర్పాటు చేసిన 26 అడుగుల పొడవు, 13 అడుగుల వెడల్పు గల స్టెయిన్‌లెస్ స్టీల్ 'స్మారకచరఖా'ను కూడా ఆవిష్కరించారు. కార్యక్రమంలో KVIC చైర్మన్ ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద 3911 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి, రూ. 101 కోట్ల మార్జిన్ మనీ సబ్సిడీని పంపిణీ చేశారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా 1100 కొత్త



PMEGP యూనిట్లను KVIC చైర్మన్ ప్రారంభించారు .

కార్యక్రమంలో ప్రసంగించిన మనోజ్ కుమార్ తన హయాంలో స్పిన్నర్లు, చేనేత కార్మికులకు రెండోసారి వేతనాలు పెంచామని తెలిపారు. అక్టోబర్ 2, 2024 నుంచి స్పిన్నర్లకు రూ. 10 బదులుగా రూ. 12.50 వేతనం అందుతుంది. అంతకుముందు, ఏప్రిల్ 1 , 2023న, ఒక్కొక్కరికి రూ.7.50 నుంచి రూ.10కి పెంచారు. ' ఖాదీ క్రాంతి ' ఆలంబనగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో ఖాదీ స్పిన్నర్లు, చేనేత కార్మికుల జీవితాల్లో పెద్ద మార్పు సాధ్యమైంది. ఖాదీ సాలుసరి ఉత్పత్తి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.55 లక్షకోట్లు దాటింది. ఖాదీ కుటుంబ కళాకారులకు ప్రయోజనాలను వర్తింపజేయాలనే ప్రధానమంత్రి దార్శనికతకి అనుగుణంగా వారి వేతనాలను పెంచాలని కమిషన్ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా సుమారు 3,000 నమోదిత ఖాదీ సంస్థలు ఉన్నాయని , వాటి ద్వారా 4.98 లక్షల ఖాదీ కళాకారులు పనిచేస్తున్నారు, వీరిలో 80 శాతం మంది మహిళలు. పెరిగిన వేతనాలు వారికి కొత్త ఆర్థిక బలాన్ని చేకూరుస్తాయి. మోదీ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు దాదాపు 213 శాతం వేతనాలు పెంచారని, ఖాదీ ద్వారా గ్రామీణ భారతదేశం ఆర్థికంగా సాధికారత సాధిస్తుందనడానికి ఇదే ప్రతీక అని ఆయన అన్నారు .

ఈ సందర్భంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన స్మారక చరఖా తరహాలో అస్మావతి రివర్‌ఫ్రంట్‌లో స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారు చేసిన స్మారక చరఖాను కెవిఐసి చైర్మన్ కెవిఐసి ఆవిష్కరించారు. అంతకుముందు సెప్టెంబర్ 12న గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఇలాంటి చరఖాను ఆవిష్కరించారు.. తన అధ్యక్ష ప్రసంగంలో, కొత్త తరాన్ని జాతిపిత మహాత్మాగాంధీ ఆలోచనలతో అనుసంధానం చేయడంతోపాటు భారత జాతీయ వారసత్వ సంపద అయిన ఖాదీ గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే స్మారక చరఖాను ఏర్పాటు చేయడం వెనుక కెవిఐసి లక్ష్యం అని చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా 'న్యూ ఖాదీ ఆఫ్ న్యూ ఇండియా' ' ఆత్మనిర్భర్ భారత్ , వికాసిత్ భారత్ క్యాంపెయిన్' ప్రచార కార్యక్రమాలకు కొత్త దిశానిర్దేశం జరిగిందని ఆయన అన్నారు . ఈ చరఖా, పూజ్య జన్మస్థలంలో ఏర్పాటవ్వడం బాపు , జాతిపిత వారసత్వాన్ని కొత్త తరానికి గుర్తుచేయడమే.

ఈ కార్యక్రమంలో, PMEGP కింద దేశవ్యాప్తంగా 3911 మంది లబ్ధిదారుల ఖాతాలకు రూ. 101 కోట్ల విలువైన మార్జిన్ మనీ (సబ్సిడీ) పంపిణీ అయ్యింది. దీని ద్వారా 43,021 కొత్త ఉద్యోగాల కల్పన సైతం సాకారం అయ్యింది. దీనితో పాటు, దేశవ్యాప్తంగా 1100 కొత్త PMEGP యూనిట్లను కూడా ఖాదీ , విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ ప్రారంభించారు. లబ్ధిదారులను ఉద్దేశించి చైర్మన్ కెవిఐసి శ్రీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , MSME మంత్రిత్వ శాఖ - మార్గదర్శకత్వం , PMEGP దేశంలోని కుటీర పరిశ్రమకు కొత్త శక్తిగా ఉద్భవించింది. దీని ద్వారా గత 10 ఏళ్లలో 9.58 లక్షల కొత్త ప్రాజెక్టుల ద్వారా 83.48 లక్షల మందికి ఉపాధి లభించింది అన్నారు. ఈ కాల పరిధిలో, KVIC సుమారు రూ. 24 వేల కోట్లు విలువైన ఆదానపు సొమ్మును పంపిణీ చేసిందని ఆయన తెలిపారు ఖాదీ , గ్రామ పరిశ్రమల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 10.17 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టి జరిగింది.

గుజరాత్‌లోని KVIC రాష్ట్ర కార్యాలయంతో అనుబంధ ఖాదీ సంస్థల ప్రతినిధులు , ఖాదీ కార్మికులు, కళాకారులు , KVIC అధికారులు , ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 20 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. తదియ రా. 01.40 |
| నక్షత్రం | : రేవతి ఉ. 09.38 |
| వర్జ్యం | : తె. 04.17 ల 05.46 |

# ఏ.పీ.జీ.వీ.బీ కస్టమర్ అవగాహన సదస్సు



**చోడవరం. (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గోవాడ అంబేరిపురం గ్రామంలో ఎపిజివిబి బ్యాంకు నందు కస్టమర్ అవగాహన సదస్సు జరిగింది అందులో భాగంగా బి.మ అబ్దుల్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సర్వీసుల గురించి కస్టమర్లు పరిపూర్ణంగా తెలుసుకోవాలని బ్యాంకు సిబ్బందితోపాటు మీ మీ గ్రామాల్లో డ్వాక్రా వివో లు సీఎస్పీలు ఎపిజివిబి బ్యాంక్ సర్వీసులు ఉచితంగా చేయడానికి సిద్ధంగా ఉన్నారని కస్టమర్లు తెలుసుకోవాలని తెలిపారు అలాగే మీరు తీసుకున్న లోన్స్ సకాలంలో చెల్లించడం వాళ్ళ కస్టమర్లమైన మీకు డబ్బు అదా అవుతుందని తెలిపారు అంతే కాకుండా మీ సేవింగ్ అకౌంట్లో డబ్బు అద చేసుకోవడంతోపాటు ఫిక్స్ డిపాజిట్లు %=బ% డిపాజిట్లు పైన మంచి వడ్డీ బ్యాంకు కస్టమర్లకు చెల్లిస్తుందని తెలిపారు అంతే కాకుండా బ్యాంక్ నుంచి మీకు ఎటువంటి సమయంలోను కూడా ఫోన్ ద్వారా ఓటిపి లు చెప్పమని కానీ మీ మీ ఖాతాల వివరములు గురించి ఎప్పుడు అడగబోమని అటువంటి ఫోన్ కాల్స్ ఏమైనా మీకు ఫోన్ కి వచ్చిన వాళ్లకి ఎటువంటి వివరములు చెప్పవద్దు తెలిపారు

మీకు అకౌంట్లో వివరములలో ఎటువంటి సందేశాలు ఉన్నా బ్యాంకుకు నేరుగా వచ్చి మన సంప్రదించి తెలుసుకోవాలని తెలిపారు అలాగే మీరు డబ్బులు తీసుకునేటప్పుడు PMJJB. PMSBY వంటి జనరల్ ఇన్సూరెన్స్ పాలసీల అడిగి తెలుసుకుని రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు వీటివల్ల కస్టమర్లకు ఎంత ఉపయోగపడుతుందని తెలిపారు ఇందులో భాగంగా క్యాషియర్ D.శివ బ్యాంకు సిబ్బంది కస్టమర్లు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటన సందర్భముగా భారత ప్రభుత్వము, భారతీయులందరిపై చేసిన అనుచిత వాక్యలకు నిరసనగా బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము జరిగినది. బీజేపీ జిల్లా కార్యాలయం నుండి రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అని రాహుల్ గాంధీని శిక్షించాలని నినాదాలు చేసుకుంటూ టౌన్ మహిళా పోలీస్ స్టేషన్ మీదుగా వేల్పుల వీధి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహము వద్ద రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను తగల బెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి.జే.పి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత పౌరసత్వము కి అనర్హుడు అని, భారత ప్రజల బాగోగులు అభివృద్ధి అవసరము లేదు కానీ బంగ్లాదేశ్, రోహింగ్యాల దౌర్జన్యాలను సమర్థిస్తున్న ఈ రాహుల్




గాంధీ ని ఇటలీ వరకు తరిమి కొట్టాలని అయన అన్నారు. ఓ.బి.సి మోర్చా స్టేట్ సెక్రటరీ కర్రి రామకృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కుటుంబము అందరు భారత వ్యతిరేకులు ఆయన తాత గారు నెహ్రూ గారు అప్పుడు చైనా ప్రధాన మంత్రి తో స్నేహం చేసి మన దేశం సీక్రెట్లు అన్ని వారికీ చూపించి 1962లో యుద్ధానికి కారకులు అయ్యారు. కాశ్మీర్ సమస్యను అప్పగిస్తే 2014వరకు జరిగిన రావణ కా ష్టం తెలిసిందే. ఈ కార్యక్రమము ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కంచి పాటి సన్యాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కారిక్రమము లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు బి. వి. యస్ వర్మ , ఏ. కొండబాబు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఇర్ర అచ్చిం నాయుడు, పిట్టా దాసుబాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సతీష్ రాజు, అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బి. నాగేశ్వరావు, అంబేద్కర్ మండల అధ్యక్షులు వి. నరసింగ్ యాదవు, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఇబ్రహీం భాషా , సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డేడ భాస్కర్, మంజుల వివిదా బీజేపీ ఓబీసీ మరియు వివిదా మోర్చాలు అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని నిరసన తెలియజేసారు.

# వేద పండితులకు నిరుద్యోగ భృతి

**విజయనగరం:** వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగ వేద పండితులు, నిరుద్యోగ భృతి పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.ఎల్.సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మేనిఫెస్టోలో భాగంగా నిరుద్యోగ వేద పండితులకు నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ.3,000 చెల్లించడం జరుగు తుందని తెలిపారు. నిరుద్యోగ భృతిని పొందే దుకు వేదవిద్య (క్రమాంతం ఆపై కోర్సులు చదివినవారు) తమ సర్టిఫికెట్లు, ఆధార్ జెరాక్స్ కాపీలతోపాటు, ఏ ఉద్యోగం చేయడం లేదన్న స్వీయ ధృవపత్రంతో, జిల్లా దేవాదాయశాఖ అధికారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విజయ నగరం కార్యాలయంలో దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోగా అందజేయాలని సూచించారు.

# స్వర్ణాంధ్ర-2047 దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించి చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్ర 2047 విజన్ పై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో కలెక్టర్ కార్యాలయ వీసి హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర జిల్లా విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈనెల 30లోగా మండలస్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని తెలిపారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్ల వార్షిక ప్రణాళికను రూపొందించి, ప్రతి ఏటా 15 శాతం ఆర్థికవృద్ధి ఉండేలా డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంత జిల్లాలో మత్స్య సంపద వృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రచించాలని ఆయన కలెక్టర్లకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ మండల స్థాయిలో ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎస్ కు తెలిపారు. సోమవారం నుంచి గ్రామస్థాయిలో గ్రామసభలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధులు, స్టేక్ హోల్డర్ల తో సమావేశం ఏర్పాటుచేసి, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనగా ప్రణాళికలు రచించబోతున్నట్లు కలెక్టర్ వివరించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## కశ్మీర్ యువత చేతుల్లో ఇక రాళ్లు ఉండవు: మోదీ

అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువ మంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

## పాకిస్థాన్, కాంగ్రెస్ ఒక తాను ముక్కలే: అమిత్ షా

ఆర్టికల్ 370 విషయంలో పాకిస్థాన్ వ్యాఖ్యలు చేయడంపై జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. భారత్‌లో ఎన్నికలపై జోక్యం చేసుకోవద్దని అన్నారు. అందుకు బదులు.. మీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడంపై శ్రద్ధ చూపాలని పాకిస్థాన్‌కు హితవు పలికారు.

కశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో తమ దేశంలో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం, భారత్‌లోని కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ఒకే వైఖరితో ఉన్నాయని పాక్ రక్షణ మంత్రి చెప్పడం తాజా చర్చకు దారితీసింది. జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ పాక్ మంత్రి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకొంది.

## 37 వేల తీర్పులను హిందీలోకి అనువదించాం: సీజేఐ

విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. రాజ్యాంగం గుర్తించిన ప్రాంతీయ భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన 22 భాషల్లోకి అనువదిస్తున్నట్టు తెలిపారు. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. విచారణ సమయంలో ఈ-ఎస్‌సీఆర్ ఉపయోగించి పాత తీర్పులను ప్రస్తావించాలని న్యాయవాదులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఈ-ఎస్‌సీఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకూ వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది.

విచారణ సమయంలో న్యాయవాదులు ఈ-ఎస్‌సీఆర్‌ను ఉపయోగించి తమ వాదనల్లో గతంలో ఇచ్చిన తీర్పులు ఉదహరించుకోవచ్చు. ఈ తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ)కి సంబంధించిన పోర్టల్‌లోనూ అందుబాటులో ఉంటాయి. అయితే.. సుప్రీం తీర్పుల అనువాదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కోర్టుల్లో అందుబాటులోకి వస్తుందని ధర్మాసనం పేర్కొంది.

## ఘనంగా ప్రారంభమైన 19వ దివ్య కళా మేళా

కేంద్ర, రాష్ట్ర ప్రతినిధులు స్టాళ్లను సందర్శించి అక్కడ ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు. కళాకారులతో మాట్లాడి వారు తయారు చేసిన ఉత్పత్తుల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. మేళాలో భాగంగా దివ్యాంగులకు ఉపకరణాలు అందజేశారు. పలువురికి రుణ సదుపాయం కల్పిస్తూ పత్రాలు అందజేశారు. మేళాకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, సాధారణ పౌరులు విచ్చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. ఈ మేళా 29వ తేదీ వరకు 11 రోజుల పాటు కొనసాగుతుంది.

## సఫాయి మిత్ర కార్మికులకు కేంద్ర మంత్రి చే జెసిబి వాహనాలు, పిపిఇ కిట్లు అందజేత

సంపూర్ణ స్వచ్ఛత, సఫాయిమిత్ర సురక్షా శిబిరం అనే మూడు ప్రధాన అంశాలతో విశాఖ నగరంలో పరిశుభ్రత చర్యల దిశగా ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. సఫాయిమిత్ర సురక్ష శిబిరాలలో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వారి సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు, భీమా యోజనాలను కల్పించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ నొల్లి నూకరత్న, జోనల్ కమీషనరు-3 శివప్రసాద్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీరు క్రిష్ణారావు, సహాయ వైద్యాధికారి క్రిష్ణం రాజు తదితరులు పాల్గొన్నరు.

# మహాలయ పక్షాలు పూర్తి విశ్లేషణ

ఆ పిల్లవాడు మరణించిన తిథినాడే మహాలయం పెట్టాలి.

ఇక ప్రమాదాలలో కానీ , ఉరిశిక్ష వల్ల కానీ , ఆత్మహత్య చేసుకుని మరణించిన వారికి ఘట చతుర్థినాడు అనగా అమావాస్య ముందురోజున పెట్టాలి.

**పితృకార్యాలు చేయకపోతే, ఏమవుతుంది?**

స్వకులం పీడయేత్ప్రేత: పరచ్ఛిద్రేణ పీడయేత్।

జీవన్న దృశ్యతే స్నేహీ మృతో దుష్టత్వమాప్నుయాత్॥ - గరుడ పురాణం

ఈ శ్లోకం అర్థం ప్రతి ఒక్కరూ ఒక పలక మీద వ్రాసి నిద్రలేవగానే కనిపించే విధంగా పెట్టుకోవాలి. గరుడ పురాణంలో శ్రీమహావిష్ణువు చెప్పిన సత్యం ఇది. కడుపులో పెట్టుకొని పెంచి పెద్దచేసి ప్రాణాలు పోయిన తరువాత కూడా ఇంటి చూరట్టుకొని వేళ్ళాడిన పితరులను నిర్లక్ష్యం చేసి వారికి ప్రేత రూపం విడిపించకపోతే ఏం జరుగుతుందో ఇందులో చెబుతున్నాడు.

"ప్రేత రూపం విడిపించని కులాన్ని (కులం = వంశం) పితరులే నాశనం చేస్తారు. అది తామే స్వయంగా చేయవచ్చు. లేదా శత్రువుల చేత చేయించవచ్చు. శరీరం ఉన్నప్పుడు నా వాళ్ళు అనుకొని ప్రేమతో సాకిన పితరులే, ప్రేత రూపం విడిపించకపోతే ఆగర్భశత్రువులుగా మారి పీడిస్తారు."

ప్రేతలు ఎవరెవరిని ఎలా బాధిస్తాయో విష్ణుమూర్తి గరుడునికి చెప్పాడు. ఆయన చెప్పిన దాన్ని బట్టీ మహాలయ పక్షాలు, తిస్రోష్టకాలు, అమావాస్య ప్రాధాన్యత తెలుసుకొని పితరులను అర్చించాలి.

వీలైతే ఈ మహాలయ పక్షాలలో ప్రతి రోజు పితృదేవతా స్తుతి పఠించాలి

**పితృ దోష నివారణ**

పితృ దోషం అంటే ఒక శాపం. గత జన్మ లో ఎవరైనా వృద్ధులకు కాని, తల్లితండ్రులకు కాని కష్టం కలిగించి ఉంటే, లేదా వ్యక్తి కి తీవ్రమైన అనారోగ్య సమస్యలు కష్టాలు కలుగుతూ ఉంటె దానికి కారణం ఆ వ్యక్తీ యొక్క తల్లిదండ్రులు లేదా పూర్వీకుల చేత చేయబడిన దోషాలు కారణమవుతాయి. పూర్వీకులు చేసిన కొన్ని దోషాల వలన వారి తర్వాతి తరం వారు కష్టాల పాలవడం పితృ దోషాలకు గురికావడం జరుగుతుంది. జాతక చక్రం లో ఇటువంటి దోషాలను గుర్తించవచ్చు. పితృదోషాల వలన అనేక రకాలైన సమస్యలు కలుగుతాయి.

ఉదాహరణకి ముఖ్యమైన పనులు పూర్తీ కాక ముందే ఆటంకాలు , వైఫల్యాలు ఎదురుకోవడం, గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలగడం. కుటుంబం లో స్త్రీ కి చిన్న వయసు లో వైధవ్యం ప్రాప్తించడం, కుటుంబం లోని వ్యక్తికీ మానసిక స్థితి సమతుల్యత లేకుండా ఉండడం, ముఖ్యం గా సంతానా భాగ్యం లేక పోవడం, పుట్టిన సంతానం జీవించకపోవడం, సంతానం వలన తీవ్ర సమస్యలు వంటివి. ప్రతి మనిషీ తన జీవితం లో పితృఋణం తీర్చాలి. దీనివలన పితరులు తృప్తి చెందుతారు. వారికి ముక్తి లభిస్తుంది.

మృత్యువు తరువాత సంతానము వారి తండ్రి గారికి శ్రాద్ధము చేయని ఎడల లేదా వారి జీవితావస్తను అనాదారణ చేసిన ఎడల పునర్ జన్మలో వారి కుండలిలో పితృ దోషము కలుగును.సర్ప హత్యా లేదా ఏదైనా నిరపరాదిని హత్య చేసినా కూడా పితృ దోషము కలుగును.

పితృ దోషమును నివారించుటకు నియమించ బడ్డ పితృ కార్యములు చేయవలెను యది మీకు సంభవము కాని ఎడల పితృ పక్షములో శ్రాద్ధము చేయవలెను. నియమిత కాకులకు మరియు కుక్కలకు బోజనము పెట్టవలెను. వట వృక్షమునకు నీరు పోయవలెను. బ్రాహ్మణులకు బోజనము పెట్టవలెను. గోవును పూజించవలెను. విష్ణువును పూజించుట లాభదాయకము.

**పితృ దేవతా స్తుతి**

శ్రాద్ధాదులలో, మహాలయ పక్షాలలో దీనిని పఠించితే పితరుల కృప లభిస్తుంది. పితృదేవతా విజ్ఞానంతో కూడిన ఈ స్తుతి ఇంట్లో ఉంటే చాలు - పితృకృప చేత ఆ యిల్లు ఆనందైశ్వర్య నిలయమవుతుంది. పుష్టికారకమైన ఈ స్తుతి శ్రాద్ధంలో భోక్తల ముందు చదవడం కూడా శ్రేష్ఠం. ఇది 'గరుడ మహాపురాణం' లో చెప్పబడుతున్నది. ఇందులో అన్ని పితృగణాలు, వాటి విశేష రహస్యాలు చెప్పబడి ఉన్నాయి. దేవతల చేత కూడా ఆరాధింపబడే మహిమాన్వితులు పితృదేవతలు. వారి అనుగ్రహం వలన వంశవృద్ధి, ఐశ్వర్య క్షేమాలు సమకూరుతాయి.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 20-09-2024


## నిదానం విలువ

ఒక వ్యక్తిని ఎదుటి వ్యక్తి దూషించినా మౌనంగా ఉన్నాడు అంటే అది తన చేతగాని తనం కాదు - కొందరి మాటలకు, విలువ తెలియని, విలువలేని కొందరు వ్యక్తులకు... బదులు చెప్పడం వృధా కాబట్టి.

కుక్కలా అరిచే ఊరకుక్కలకు సమాధానం చెప్పడం వృధానే అవుతుంది మౌనం వహించడమే ఉత్తమం.

అలాగే, జీవితం సాఫీగా నడుస్తుందనే భరోసా ఎవ్వరు ఇవ్వలేరు.! కరెంట్ తీగలపై సునాయాసంగా గిరికీలు కొట్టే కాకి ఒక్క సారి షాక్ తగిలి నేలకూలి పోతుంది! అన్నీ రోజులు మనకు అనుకూలమనుకోవడం భ్రమే అవుతుంది.

ప్రాయం వాలిపోయేకొద్దీ జవసత్వాలు సన్నగిల్లుతుంటాయి.!అవయవాలు ఎప్పటిలా సహకరించక పోవచ్చు. నోటి పొగరు నా నీ భేదాలు చూడదు.! అడ్డంగా నడిచేవారు గమ్యం చేరడం కష్టమే.!

ఆలాగే, మెరుపులు మెరిసినంత మాత్రాన వర్షాలు కురువవు.! పంతం పట్టినంత మాత్రాన పనులు జరగవు. ప్రతీ దానికి కొన్ని పరిమితులు ఉంటాయి.

మానవీయ కోణం ఉంటేనే మనుషుల తత్వం అర్థం మౌతుంది.!

అన్నీ మనం అనుకున్నట్టు ఉండవు.! నేనే అన్నింటికి అనే అహంకారం పాతాళానికి నెట్టేస్తాయి. వాగ్వివాదం వలన నష్టమే కానీ, లాభముండదు.

## గాజుల అలంకరణలో మరిడిమాంబ అమ్మవారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గవరపాలెంలో కొలువైన శ్రీ మరిడిమాంబ అమ్మవారి నెల పండుగ సందర్భంగా గురువారం అమ్మవారికి భక్తులు సహకారంతో గాజులతో అలంకరణ చేశారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి క్యాలెండర్ల,ను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు ఎల్లపు వెంకటరమణ, అధ్యక్షులు బిఎస్ యమ్ కె జోగి నాయుడు, కార్యదర్శి కాంద్రేగుల హరి కిషోర్, ఉపాధ్యక్షులు కే యం నాయుడు, కోశాధికారి కాంద్రేగుల శ్రీనివాసరావు. డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన అనకాపల్లి ఏరియా రాజపుత్ర సమాజ్



(ఫైల్ ఫోటో)

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గడచిన ఎన్నికలలో భాగంగా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా భోగాపురం అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ లో మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు పేరు పెడతామని ప్రకటించి జరిగిన క్యాబినెట్ సమావేశం లో ఆ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అనకాపల్లి ఏరియా రాజపుత్ర సమాజ్ ( క్షత్రియ సంక్షేమ సమితి) ధన్యవాదాలు తెలిపింది. గురువారం స్థానిక విజయ రెసిడెన్సి లో గురువారం జరిగిన సమావేశంలో క్షత్రియ సంక్షేమ సమితి అధ్యక్ష కార్యదర్శులు డివి జగన్నాథరాజు, పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికా ఏ ఎస్ రాజు మాట్లాడారు.జూలై 4 వ తేదీ 2023 లో విజయవాడ లో జరిగిన అల్లూరి 125 వ జయంతి వేడుకలలో అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ని క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర కన్వీనర్ గొట్టుముక్కల రఘు రాజు ప్రతిపాదనలు పెట్టి, ఆయనను విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే అదే సభలో చంద్రబాబు నాయుడు ప్రకటించే విధంగా కృషి చేస్తానని ఇచ్చిన హామీ నీ నిలబెట్టుకున్నారన్నారు.

భోగాపురం ఎయిర్పోర్ట్ కి అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టాలి అని రెండవది రాజధాని విజయవాడ లో క్షత్రియులకి అల్లూరి స్మృతివనం ఏర్పాటు చేయాలని నిరుపేద క్షత్రియులకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం సంవత్సరానికి 50 కోట్ల రూపాయలతో నిధి ఏర్పాటు చేయలనీ ఆ సభలో నారా చంద్రబాబునాయుడు ని క్షత్రియ నేతలంతా కోరడం జరిగింది అన్నారు. అలాగే భోగాపురం ఎయిర్పోర్ట్ లో ఒక టెర్మినల్ కి స్వర్గీయ పీవీజీ రాజు పేరు పెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఈ సమావేశం లో మార్కెట్ మాజీ చైర్మన్ డీవీవీ గోపాలరాజు, మాజీ జెడ్పిటిసి సభ్యులు పూసపాటి భరత్ బాబు, బి ఎస్ ఆర్ ఏ వర్మ, ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు గణపతిరాజు రాజా, మాజీ సర్పంచ్ ఉప్పలపాటి మధుబాబు, పాకలపాటి రాజబాబు, కొప్పెర్ల శ్రీనివాసరాజు, దాట్ల బాబు, చేకూరి సుధాకర్ రాజు, ఆర్టీసీ వర్మ, చేకూరి బాలరాజు, డి శ్రీనివాసరాజు, పెనుమత్స సతీష్ వర్మ, కనుమూరి నానాజీ రాజు, చేకూరి వెంకటపతి రాజు, కుచ్చెర్లపాటి రామకృష్ణంరాజు, వేజర్ల వర్మ, రాజేష్ వర్మ, పెనుమత్స్ వెంకటేశ్వరరాజు, శివరామరాజు తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నెహ్రూ నగర్ భారీ అన్నదానంలో కంచర్ల



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ టీ ఐ సి పాయింట్ వద్ద గల నెహ్రూ నగర్ లో కంచర్ల యువసేన, నెహ్రూ నగర్ గ్రామ సేవా సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్, ఉపకార్ గ్రూప్ చైర్మన్, ఎస్ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త, నిర్మాత, సంఘ సేవకులు డా. కంచర్ల అచ్యుతరావు హాజరై భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. అచ్యుత రావు మాట్లాడుతూ, నెహ్రు నగర్ ప్రాంతంలో సంగం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఏ కార్యక్రమం జరిగినా తన దృష్టికి వచ్చిన వెంటనే వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నానని, ఇక ముందు కూడా ఏ కార్యక్రమం చేసిన తాను వారికి తన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని, అలాగే ఆ విఘ్నేశ్వరుని చల్లని చూపులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సుమారు 3000 మందికి బోజనాలు ఏర్పాటు చేశారు ,నెహ్రు నగర్ గ్రామ పెద్దలు 12వ వార్డు జనసేన అధ్యక్షులు పొట్టి అప్పారావు మాట్లాడుతూ, తాము విగ్రహం పెట్టినప్పుడు నుండి అణువు వరకు ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా సహాయం చేసిన కంచర్ల అచ్యుతరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగ, భాష, ధన, రాజు, నాని, నెహ్రు నగర్ గ్రామ సేవా సంఘం సభ్యులు రవి, బాల, గణేష్, తదితరులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మిరియాలు వలిచే యంత్రాలకు దరఖాస్తులు ఆహ్వానం

**పాడేరు:** కేంద్ర ప్రభుత్వం స్పైసెస్ బోర్డు సహకారంతో గిరిజన రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలు, శుభ్రపరిచే యంత్రాలు పంపిణీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మిరియాలు వలవడానికి, ఎండబెట్టిన తరువాత శుభ్రం చేయడానికి ఉపయోగ పడే యంత్రాలను గిరిజన రైతులకు 75 శాతం రాయితీపై అందిస్తామన్నారు. యంత్రాలు, విద్యుత్తు, డీజిల్, పెట్రోల్ సహాయంతో పనిచేస్తాయన్నారు. అదే విధంగా అల్లం, పసుపు పాలిష్ చేసే యంత్రాలను 75 శాతం రాయితీపై మంజూరు చేస్తామన్నారు. రైతులు ముందుగా యంత్రాలకు పూర్తిగా చెల్లింపు చేయాలని పేర్కొన్నారు. అనంతరం రైతు ఖాతాకు 75శాతం రాయితీ జమ చేస్తామన్నారు. మిరియాలు, అల్లం, పసుపు సాగు చేస్తున్న గిరిజన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 90 శాతం రాయితీపై అందిస్తామన్నారు. ఐటిడిఏ కార్యాలయంలో స్పైసెస్ బోర్డు కార్యాలయం లో ఉన్న ఉద్యాన వన విభాగం లో విభాగం లేదా సెరీకల్చర్ అక్టోబరు 10 వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలని కోరారు. దరఖాస్తులకు ఆధార్ కార్డు, కులధృవీ కరణ పత్రం, బ్యాంకు పాసు పుస్తకం మొదటి పేజీ, పోడు పట్టా లేదా భూమి పట్టా జెరాక్స్ కాపీలను (కనీసం 1 ఎకరం భూమి) మొబైల్ ఫోన్ నంబరు, పాస్పోర్టు సైజు ఫోటోలను దరఖాస్తులకు జత చేయాలని పేర్కొన్నారు.

## పర్యాటక అవార్డులకు కొరకు జిల్లా నుండి దరఖాస్తుల స్వీకరణ

### ఈనెల 22 దరఖాస్తులకు చివరి తేది
### జిల్లా పర్యాటక అధికారి శ్రీమతి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించే కార్యక్రమంలో అవార్డుల ప్రధానం కొరకై 2023- 24 సంవత్సరానికి అర్హులైన పర్యాటక రంగాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి శ్రీమతి ఎస్వీఎస్ సుబ్బలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 38 విభాగాల నుంచి 41 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులను టూరిజం వెబ్సైట్ www.aptourism.gov.in నుంచి డౌన్లోడ్ చేసుకుని పూర్తి చేసిన తర్వాత ఎపి టూరిజం అథారిటీ, 5వ ఫ్లోర్, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు ఈ నెల 22లోగా అందజేయాలని కోరారు.ఉత్తమ హోటల్ (5 స్టార్, డీలక్స్), ఉత్తమ హోటల్ (5 స్టార్, 4 స్టార్, 3 స్టార్), ఉత్తమ బడ్జెట్ హోటల్, బెస్ట్ వే సైడ్ ఎమినిటీస్, ఉత్తమ హరిత హోటల్, ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్, ఉత్తమ థీమ్ ఆధారిత రిసార్ట్, హోటల్లోని ఉత్తమ రెస్టారెంట్, ఉత్తమ థీమ్ రెస్టారెంట్, ఉత్తమ స్టాండ్-అలోన్ రెస్టారెంట్, ఉత్తమ చెఫ్, ఉత్తమ చెఫ్ (ఆంధ్రా వంటకాలు), ఉత్తమ స్టాండ్-ఒంటరి కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ యూనిక్ టూరిజం ప్రాజెక్టు, టూరిస్టు డెస్టినేషన్ ఉత్తమ పౌర నిర్వహణ (పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు), ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉత్తమ జిల్లా (కలెక్టర్), ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ బీచ్, ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ రైల్వే స్టేషన్, సినిమా షూటింగ్ ఉత్తమ స్థానం, ఉత్తమ పర్యాటక అనుకూల విమానాశ్రయం, బెస్ట్ టూరిస్టు ఫ్రెండ్లీ బస్ స్టాండ్, స్థానిక పర్యాటక ప్రాజెక్టులు, టూరిజం ప్రాజెక్టు ఉత్తమ సమగ్ర అభివృద్ధి, ఉత్తమ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్, ఉత్తమ ట్రావెల్ ఏజెంట్ (బోటింగ్), ల్యాండ్, ఏరో, వాటర్ స్పోర్ట్స్ కోసం బెస్ట్ అడ్వెంచర్ ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (డొమెస్టిక్), అత్యంత వినూత్నమైన ఇన్బౌండ్ టూర్ ఆపరేటర్ (దేశీయ), టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్న బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ, ఉత్తమ పర్యాటక విద్యా సంస్థ, రచన/ప్రచురణలో శ్రేష్ఠత, ఉత్తమ టూరిస్ట్ గైడ్, ఏపీ టూరిజంపై ఉత్తమ చిత్రం, ఉత్తమ పర్యాటక ప్రమోషన్ కొలెటరల్ పబ్లిసిటీ మెటీరియల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క అత్యంత వినూత్న వినియోగం/ఉత్తమ టూరిజం వెబ్సైట్/పోర్టల్ ప్రమోటింగ్, ఆంధ్రప్రదేశ్ కళ, సంస్కృతి ద్వారా పర్యాటక ప్రచారం, ఎపి టూరిజాన్ని ప్రోత్సహించే ఉత్తమ బ్లాగర్/సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ విభాగాలకు అవార్డులు అందజేయనున్నట్లు వివరించారు.

## ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ రాష్ట్ర అధికారిని కలిసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడేందుకు పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ రాష్ట్ర అధికారి లక్ష్మి షా ను కోరారు .ఎమ్మెల్యే ఆయను కలిసి జిల్లాలో వైద్యకళాశాల వివరాలు అందించారు. జిల్లా కేంద్రంలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య సేవలు త్వరగా అందుబాటులోకి వచ్చేలా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే లక్ష్మి షా ను కోరారు అలాగే మంజూరైన మెడికల్ కళాశాల పనులు వేగవంతానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాలో వైద్య సేవలను మెరుగుకు తన వంతు కృషి చేస్తానని లక్ష్మి షా తెలియజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సమతా కళాశాలకు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెటెన్సెస్ (సి ఎస్ సి) నుండి "ఉత్తమ కళాశాలగా గుర్తింపు"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎంవీపీ కాలనీలోని సమత డిగ్రీ కళాశాలకు మరియు కళాశాల ప్రిన్సిపాల్ కు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెటెన్సెస (సి ఎస్ సి) నుండి ఉత్తమ కళాశాల మరియు ఉత్తమ ప్రిన్సిపాల్ పురస్కారం లభించింది. కార్యక్రమములో సి ఎస్ సి సీనియర్ కన్సల్టెంట్ వై రామమోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం చదువే కాకుండా, వారి భవిశ్యత్తుకు అవసరమైన ఇతర ఆన్లైన్ నైపుణ్యాలలో శిక్షణనిస్తున్న కళాశాలలకు ఉత్తమ కళాశాల గా గుర్తింపు పొందడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ ఎస్ విజయ రవీంద్ర , కళాశాల డైరెక్టర్ & ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస రావు ను మరియు సిబ్బందిని అభినందించారు.

## పొరుగు రాష్ట్ర వ్యక్తిని జాతీయ సలహాదారుగా నియామకంపై దర్యాప్తు!

### గత ఐదు ఏళ్లల్లో ప్రభుత్వ ప్రకటనల జారీ లో అవకతలు వెలికి తీసి చర్యలు తీసుకోవాలి!

**విజయవాడ, (ఆర్.ఎన్.ఐ):** అనాది నుండి పత్రికా రంగానికి పట్టుకొమ్మ, జర్నలిజానికి రాజధాని ప్రసిద్ధి చెందిన విజయవాడలోను, ఆంధ్రప్రదేశ్ లోను అనేకమంది ఉద్ధండులైన ప్రముఖ జర్నలిస్టులు ఉండగా, రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర జర్నలిస్టుల పై విషం కక్కిన తెలంగాణ పాత్రికేయుడిని అంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారుగా నియమించటం, ఆయనకు ముగ్గురు పి ఆర్ ఓ లు వారి సిబ్బంది ఇతర ఖర్చులు హైదరాబాద్ లో ఉంచి భరించి ఆనాటి ప్రభుత్వం ఏమి సాధించిందో విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఫర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (ఏ పి జె యు ) ప్రభుత్వాన్ని కోరింది.



చలాది పూర్ణచంద్రరావు, ప్రధానకార్యదర్శి, ఏపిజెయు



జాలే వాసుదేవ నాయుడు, అధ్యక్షులు, ఏపిజెయు

గడచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రము నుండి అనేక కష్టం నష్టాలకు వోర్చి ప్రచురిస్తున్న చిన్న మధ్యతరహా పత్రికలకు నిధులకొరత పేరుతో కనీస ప్రకటనలు కూడా ఇవ్వకుండా వేధించారని ఏ పి జె యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జాలే వాసుదేవ నాయుడు, చలాది పూర్ణచంద్ర రావు లు నేడు విజయవాడ లో విడుదల చేసిన పత్రికాప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

వాస్తవానికి రెండు ఊరుపేరు కూడా వినని స్థానికేతర పత్రికలకు సదరు జాతీయ సలహాదారు వత్తిడి మేరకు ప్రతినెలా ఒక్కొక్క దానికి 40వేలకు తగ్గకుండాను, అలాగే ప్రతి ప్రత్యేక రోజుల్లోను,నాటి ముఖ్యమంత్రి బటన్ నొక్కే కార్యక్రమం వున్న రోజుల్లో ఒక్కొక్క దానికి లక్ష నుండి లక్షన్నర రూపాయల విలువైన ప్రకటనలు జారీ చెయ్యటం వలన భారీగా ప్రజాధానం వృధా జరిగిందన్న అధికార వర్గాల సమాచారం మేరకు ఈ విషయంలో కూడా ఏసీబీ, లేదా విజిలెన్స్ శాఖలతో దర్యాప్తు జరిపించాలని వారు కోరారు.

ఐదేళ్ల ప్రభుత్వంలో విచ్చల విడిగా షుమారు 850 కోట్లకు పైగా జారీ చేసిన ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి కూడా, ఆంధ్రజ్యోతి లాంటి ప్రముఖ పత్రికకు ఉద్దేశ పూర్వకంగా జారీ చెయ్యక పోవటం అధికార దుర్వినియోగమేనని దీనిపై కూడా విచారణకు ఆదేశించాలని వాసుదేవ నాయుడు, పూర్ణచంద్ర రావు లు ప్రభుత్వాన్ని కోరారు. అసలు ఏ ప్రాతిపాధికపై కొట్లాది ప్రభుత్వ ప్రకటనలు కొన్ని పత్రికలకు జారీ చేసి భారీగా ప్రజాధనం వృధా చేశారని వారు ప్రశ్నించారు.మడతవిప్పని కొన్ని దినపత్రికలు కిరాణా షాపులు, హోటల్లు, మషాలా దుకాణాలకి పొట్లాలకోసం క్వింటాల్ కి 4500,5000 కి అమ్మినవి కూడా సర్కులేషన్ క్రిందే పరిగణ లోనికి వస్తుందా అని వారు ప్రశ్నించ్చారు.వీటి అన్నింటిపై దర్యాప్తు సంస్థతో లోతుగా దర్యాప్తు జరిపించి ప్రజాధనం తిరిగి రాబట్టాలని వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు.

ఇకనుండి ప్రస్తుత ప్రభుత్వం జారీ చేసే ప్రకటనలు ఒక్కొక్క సందర్భంలో ఒక ప్రముఖ పేపరుకి నిలిపి వేస్తే ఆ మొత్తం రాష్ట్రము లోని అన్ని చిన్న మధ్యతరహా పత్రికలకి ప్రకటనలిచ్చి ఆదుకోవచ్చుని, అందుకు పెద్ద పత్రికలకు రోస్టర్ పద్ధతిలో ప్రకటనలు ఇచ్చి ఆదుకోవాలని వాసుదేవ నాయుడు, పూర్ణచంద్ర రావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేశారు.

తమ యూనియన్ 1988 లో మచిలీపట్టణంలో ఏర్పాటయ్యిందని, దానికి ఆనాటి కేంద్ర మంత్రులు ఉత్తంభాయ్ పటేల్, జి వెంకటస్వామి, నాటి మచిలీ పట్టణం పార్లమెంట్ సభ్యులు కావూరి సాంబశివరావు, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పి కృష్ణమూర్తి తో పాటు పలువురు మంత్రులు శాసన సభ్యులు, అధికారులు హాజరయి 35 ఏళ్ళు కావస్తోందన్నారు. 35 సంవత్సరములు అయినా సందర్భంగా యూనియన్ కి గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించిన కావూరు సాంబశివరావు (15 సంవత్సరాలు)కి. సే అంబటి బ్రాహ్మణయ్య ( 7 సం. రాలు)ప్రముఖ సమాజక సేవా సంస్థ "తెలుగులోగిలి " అధ్యక్షులు డా. పి. ఎస్ రావు ( 5 సం. రాలు )వ్యవహరించగా గత 8 సం. రాలుగా మాజీ మంత్రి, అవనిగడ్డ శాసన సభ్యులు, గాంధీక్షేత్రం సంపాదకులు మండలి బుద్ధప్రసాద్ లు వ్యవహరిస్తున్నారు. వారికి, అంబటి కుటుంబ సభ్యులకు,సీనియర్ జర్నలిస్ట్ లకు త్వరలో నిర్వహించనున్న 35 వ వార్షికోత్సవం లో సత్కారం జరిపేందుకు తమ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో నిర్ణయించి నట్లు వాసుదేవ నాయుడు, పూర్ణచంద్ర రావులు ఈ ఈనాడు ప్రకటనలో తెలిపారు.

సం. చలాది పూర్ణచంద్ర రావు
ప్రధానకార్యదర్శి ఏపిజెయు
సీనియర్ ఉపాధ్యక్షులు
All india newspaper employees fedaretion,NewDelhi
Camp. Vijayawada
9491545699

## ఉచిత ఉచిత నేత్ర వైద్య శిబిరానికి కరపత్రం ఆవిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, మరియు రౌండ్ టేబుల్ ఇండియా వారు పాత నగరం శ్రీ స్వామి వివేకానంద సంస్థ నందు, 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ప్రారంభించబడుతుందని, కరపత్రికను ఆవిష్కరిస్తున్న వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్, మరియు రౌండ్ టేబుల్ సంస్థ ఉమ్మడి రాష్ట్రాల చైర్మన్ మక్సుద్ అహ్మద్ , పిల్లల వైద్య నిపుణులు ముస్తాఫ్ అహ్మద్ చేతుల మీదుగా కరపత్రాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ . జహీర్ అహ్మద్ గారు మాట్లాడుతూ, ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ వై.రాజు, సంస్థ సభ్యుల పైడిరాజు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి స్కూల్లో సీమంతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 81వ వార్డులో పాత 19వ వార్డు అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు సీమంతం, మరియు పోషక ఆహారాలు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ మాజీ కౌన్సిలర్ పెతకంశెట్టి జగన్మోహనరావు, తెలుగుదేశం నాయకులు మల్ల రామకృష్ణ పిలా రమణారావు మల్ల జగదీష్ కొణతాల శ్రీనివాసరావు అంగన్వాడి మేడం లక్ష్మి టీచర్ బుద్ధ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో మొక్కలు నాటిన కార్పొరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లంకెలపాలెం ఏలేరు కెనాల్ వద్ద గల స్మశాన వాటిక లో గురువారం కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా పనిచేయాలని, ఫార్మా కాలుష్యాన్ని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం రాజు, గుర్రం బాబురావు, గుర్రం శివ, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు పార్సిల్ సర్వీస్ లు ద్వారా అక్రమ రవాణా ను అరికట్టేందుకు పోలీస్ జాగిలాలు ద్వారా పోలీసుల విస్తృత తనిఖీలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా ను అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు పోలీస్ జాగిలాలు ద్వారా అనకాపల్లి, నర్సీపట్నం తదితర ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ మరియు ప్రైవేట్ పార్సిల్ సర్వీస్ లు వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాలను వాసనను గ్రహించి పసికట్టే పోలీస్ జాగిలాలు ద్వారా పటిష్ట తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీసులు. అంతేకాకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు మరియు చెక్ పోస్ట్ ల వద్ద ఇతర రవాణా మార్గాల ద్వారా జరిగే గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత అక్రమ సంపాదనకు ఆశపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయిని సేవించేవారు మానసికంగా శారీరకంగా దుష్పరిణామాలకు గురవుతున్నారని, దాని కారణంగా సమాజంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు తలవంపులు తెస్తుందని, మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే వారికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని మరియు వారి కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయిన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా కష్టపడి చదువుకోవడం మరియు క్రీడలలో కెరీర్ నిర్మించుకుని ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరా కావాలని తెలిపారు. ప్రజలు గంజాయి అక్రమ రవాణా మరియు గంజాయి సేవించిన అటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారాన్ని స్థానిక పోలీసులు గాని, డైల్ 100/112 సామాజిక బాధ్యతగా తెలియజేయాలని, తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని జిల్లా ఎస్పీ పత్రికా ముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రేవతమ్మ, నర్సీపట్నం టౌన్ ఎస్సై సుధాకర్, అనకాపల్లి టౌన్ ఎస్సై ఆలీ షరీఫ్, పోలీస్ జాగిలాలు టీం లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

## రోడ్డు మరమ్మతులకు రూ.11.75 కోట్లు మంజూరు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ.11.75 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాకు సంబంధించి రూ.11.75 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ నెల 18వ తేదీన జి.ఓ ఆర్ టి సంఖ్య.53 జారీ చేసిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్టేట్ హైవే రోడ్లకు, జిల్లా ప్రధాన రహదారులకు అత్యవసర మరమ్మతులు, ప్యాచ్ వర్క్లను చేపట్టుటకు రూ.290.40 కోట్ల మొత్తానికి పరిపాలనా అనుమతిని ఇచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2024 జూలై నెలలో భారీ వర్షాలు/వరదలు కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను ఇందులో చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జిల్లాలో ప్రధాన జిల్లా రోడ్లు (ఎండీఆర్), స్టేట్ హైవే (ఎస్హెచ్) రోడ్ల అత్యవసర మరమ్మతులు, ప్యాచ్ పనులకు రూ.11.75 కోట్లతో అంచనాలు సమర్పించగా ప్యాచ్ వర్క్స్ కింద రూ.2 కోట్లతో 72.76 కిలోమీటర్లు, అత్యవసర మరమ్మతుల కింద రూ .9.75 కోట్లతో 128.66 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. 85.88 కిలోమీటర్ల ఎస్హెచ్ మరమ్మతులు చేపట్టనుండగా అందులో 19 కిలోమీటర్లను రూ.61 లక్షలతో ప్యాచ్ వర్క్స్, 66.88 కిలోమీటర్లు రూ.4.60 కోట్లతో అత్యవసర మరమ్మతులు చేపట్టనున్నట్లు వివరించారు. ఎండీఆర్ కింద 115.53 కి.మీ మరమ్మతులు చేపట్టనుండగా అందులో ప్యాచ్ వర్క్స్ కింద రూ.1.39 కోట్లతో 53.76 కి.మీ.లు, రూ.5.15 కోట్లతో 61.78 కి.మీ.లను అత్యవసర మరమ్మతుల కింద చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 201.42 కిలోమీటర్లను మరమ్మతులు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అంతర కళాశాలల కోడ్ కాన్ఫ్లక్స్ పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో "జాతీయ ప్రోగ్రామర్స్ డే " సందర్భంగా సెప్టెంబర్ 18 న అంతర కళాశాలల "కోడ్ కాన్ఫ్లక్స్ 2కె24" పోటీలు నిర్వహించింది.ఈ సందర్భంగా గీతం యూనివర్సిటీ సిఎస్ఇ హెచ్ఓడి డా.వై.లక్ష్మీశ్వరి విద్యార్థులకు ప్రోగ్రామింగ్‌పై యొక్క ప్రాముఖ్యతను వివరించారు.కళాశాల విధ్యార్థినులతో పాటు విశాఖపట్నంలోని అనేక డిగ్రీ కళాశాలలు అయిన ఆదిత్య డిగ్రీ కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, ప్రిజం డిగ్రీ కళాశాల, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్, రఘు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు కౌన్ బనేగా సైబర్ చాంప్, టెక్ ట్విస్ట్, వర్డ్ క్రాకిల్, టెక్నో మైండ్ ఛాలెంజ్, సింబాలిక్ స్మార్ట్‌లు మరియు ఇంపాక్ట్ కోడ్ పోటీలలో పాల్గొని డాక్టర్ వై యశోధ అసిస్టెంట్ ప్రొఫెసర్ గీతం యూనివర్సిటీ , డాక్టర్ విద్యా ప్రిన్సిపల్ ప్రిజం డిగ్రీ కళాశాల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రమాణపత్రాలు గెలుచుకున్నారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.శిరీష,జి.దీప్తి,ఎస్.మాధురి,జె.అనిత రాణి ,కుంకుం ధారా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవముగా స్వామి వారి నిత్య కల్యాణం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## దళితులకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వవలసిందిగా, డాక్టర్ వీరేంద్ర కుమార్ సమస్యలను విన్నవించిన సురేష్ మీనన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ వీరేంద్ర కుమార్ కేంద్ర సోషల్ జస్టిస్ మరియు ఎంపవర్మెంట్ మినిస్టర్ గారిని సర్కిల్ హౌస్ విశాఖపట్నం నందు డాక్టర్ ఎం సురేష్ మీనన్ కన్వీనర్ డాక్టర్ ఫోరం కలసి అనేక సమస్యలపై విన్నవించడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు అన్నిటిని ఇతర పనులకు డైవర్ట్ చేయటం వల్ల దళితులకు తీవ్ర అన్యాయం జరిగింది దానికి ప్రతిఫలంగా ఆంధ్రప్రదేశ్ లోని దళితులకు ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. అదే రకంగా 28 దళిత కార్యక్రమాలను రద్దు చేయడం జరిగింది దీని మూలంగా దళిత సామాజిక వర్గం సుమారుగా 10 సంవత్సరాలు వెనక్కి వెళ్ళటం జరిగింది వాటిని పునరుదించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సిఫార్ చేయవలసిందిగా కోరడం జరిగింది. యు జి సి ద్వారా పిడిఎఫ్ ప్రోగ్రాం ని ఎస్సీ/ఎస్టీ/బీసీ వారికీ పున ప్రారంభించవలసిందిగా కోరుచున్నాము. దివ్యాంగుల కొరకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము.

## సుదర్శన యాగానికి పోటెత్తిన భక్తులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ ఎర్ని దుర్గమాంబ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చండీ సహిత సుదర్శన యాగానికి భక్తులు పోటెత్తారు. గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు భక్తుల సహస్రాలతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. బాలభాను అర్చక మరియు పురోహిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగంలో రెండో రోజు వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు అమ్మవారిని పరమేశ్వరున్ని స్తుతిస్తూ సాగిన ఈ యాగంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు ఒమ్మి సన్యాసిరావు యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేశారు.

## జిల్లాలో రెండవ రోజు స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛత హి సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు జిల్లాను పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. స్వచ్ఛత హి సేవ - 2024లో భాగంగా రెండవ రోజు జిల్లాలో గల 24 మండలాల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు చేపట్టినట్లుగా కలెక్టర్ తెలిపారు. మండలాల్లో స్కూళ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేయడంతోపాటు, గ్రామాలను పరిశుభ్రం చేయడం, గ్రామాలలో ప్రజలు మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజలు చీపురు చేతపట్టి రోడ్ల శుభ్రం చేయడంతో పాటు కాలువను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లుగా తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ.అడ్డాల వెంకట వర్మ రాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ రాహుల్ గాంధీపై బి జె పి మిత్రపక్షమైన శివసేన పార్టీ (షిండే వర్గం) శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్ మరియు ఇతర బి జే పి నేతలు చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు వై.యస్.షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈ రోజు ఉదయం 11:00 గంటలకు విశాఖపట్నం జీవీఎంసీ ఆఫీసు ఎదురు గా ఉన్న గాంధీ విగ్రహం దగ్గర విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ. అడ్డాల వెంకట వర్మ రాజు గారి అధ్యక్షతన పెద్దఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. తదుపరి విశాఖజిల్లా పోలీస్ కమిషనర్ వారికి లిఖిత పూర్వక ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ భగత్ పిరిడీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఏపీసీసీ సెక్రటరీ గాదం. మహేష్ మూల.వెంకటరావు వార్డు ప్రెసిడెంట్లు మధుసూదన్, గౌతమ్ కుమార్, రజినీకాంత్,బ్రహ్మం మరియు సీనియర్ నాయకులు మూర్తి గారు, పడాల.రమణ గారు,కస్తూరి వెంకట రావు గారు,పెద్దలు, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు మణికుమార్, సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా గౌరీ సంక్షేమ సేవా సంఘం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మురళి నగర్ శ్రీ గౌరి సంక్షేమ సేవా సంఘం..విజయవాడ వరద బాధితుల కోసం రూ 25,516 ల విరాళం అందజేసి అండగా నిలిచారు.

ఈ మొత్తాన్ని పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పీజీవిఆర్ నాయుడు ( గణబాబు) కు వారి కార్యాలయంలో సంఘం ప్రతినిధులు అంతా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్ల రమణ కార్యదర్శి పాలమర శెట్టి చిన్న మాట్లాడుతూ విజయవాడలో జరిగిన వరద బీభత్సానికి అక్కడి ప్రజలంతా అల్లాడిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి తమ వంతు సహకారంగా ఈ చిన్న మొత్తాన్ని తమ ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్ల రమణ, కార్యదర్శి పాలమరశెట్టి చిన్న, ఆడిటర్ దాడి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు పిల్లా హెచ్ ఎస్ ఆర్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్ లో ప్రతిజ్ఞ



**చోడవరం. (విశాఖ సమాచారమ్):** చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ లో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఆదేశాలతో ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వారి సూచనల మేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో గురువారం కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞను అధ్యాపకులు, విద్యార్థుల చేత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సత్యవతి ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో 17 నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహింపబడునని తెలిపారు.

## ఉత్తమ కళాశాల గా డివిఎన్ గుర్తింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి వీరునాయుడు కళాశాలకు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటీన్సిస్ (సిఎస్ సి) నుండి అత్యుత్తమ పురస్కారం లభించింది. ఈ పురస్కారం ప్రతి సంవత్సరం సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా అందజేస్తారు. ఈ పురస్కారం లభించినందుకు కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యను, ఉత్తమ నైపుణ్యాలను, ప్రాంగణ నియామకాలు అందజేస్తున్న సంస్థకు ఈ అవార్డు అందజేస్తారన్నారు. ఈ పురస్కారాలను రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సంస్థలకు మాత్రమే అందించబడుతున్నాయన్నారు. ఈ కోవకు దాడి వీరునాయుడు కళాశాల చెంది ఉండడం ఎంతో ప్రతిష్ఠాత్మకం, హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ వైస్ దయా మాధురి,సి. యస్. సి అధికారి వై. రామ్మోహన్ రావు ,ఎస్ ఆర్ జమీర్, పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాన్ని బిజెపి నాయకులు అవమానించటం చాలా దుర్మార్గం



**విజయనగరం:** తేదీ 19.09.2024నఏ.పి.సి.సి అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాలు మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు పార్లమెంట్ సమావేశాలలో అధికార పార్టీకి మణిపూర్లో గిరిజనులకు హింస జరిగిన సంఘటనలు దేశ ప్రధానమంత్రి మణిపూర్ రాష్ట్రంలో పర్యటించకపోవడం.దేశంలో బిజెపి నాయకులు చేస్తున్న అరాచకాలు అదేవిధంగా నిత్యవసర సరుకులు రోజురోజుకు పెరిగిపోవడం దేశ ప్రజలు అల్లాడిపోతున్నారని పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచడం పదేపదే ప్రశ్నిస్తున్నందుకు. బిజెపి మంత్రులు బిజెపి నాయకులు ఓర్వలేక ఈరోజు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ ప్రతిపక్ష నేత గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారికి శివసేన పార్టీ నాయకులు షిండే వర్గం, శాసనసభ్యులు సంజీవి గైక్వాడ్ మరియు బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారికి అనుచిత వ్యాఖ్యలు తో అనుమానించటం చాలా దురదృష్టకరము రాహుల్ గాంధీ గారికి తక్షణమే క్షమాపణ చెప్పాలి అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి భారతదేశ కోసం నాయనమ్మ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయఇందిరా గాంధీ గారు మరియు తండ్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు ప్రాణత్యాగం చేసిన కుటుంబం పార్లమెంట్ ప్రతిపక్ష నేతపై ఉగ్రవాది నాలుక చీరేస్తాము కోస్తాము అనడం చాలా దురదృష్టకరము పార్లమెంట్ ప్రతిపక్ష నేతకు రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నిస్తున్నాను ఈ కుటుంబం పైన ఇటువంటి దుర్మార్గపు పదజాలతో అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని బిజెపి మిత్రపక్ష నాయకులకు ప్రశ్నిస్తున్నాను ఇటువంటి దుర్మార్గపు వ్యాఖ్యలు చేయకుండా బిజెపి నాయకులు నోరు అదుపు చేసుకోవాలని మరల ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే తగిన మూల్యం బిజెపి పార్టీ చెల్లించక తప్పదు ఎపిసిసి జనరల్ సెక్రటరీ పాచిపెంట శాంతకుమారి డిమాండ్ చేశారు ,విజయనగరం జిల్లా డి.సి.సి అధ్యక్షులు అధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయనగరం జిల్లా ఎస్పీ ఆఫిస్ సూపర్ డెంట్ గారికి బిజెపి మిత్రపక్ష నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది.

## జిల్లాలో ప్రారంభమైన ఇసుక సరఫరా



**పార్వతీపురం/భామిని, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం ఇసుక పోర్టల్ ను ప్రారంభించడంతో జిల్లాలో తక్షణం ఇసుక సరఫరా ప్రారంభమైంది. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. భామిని మండలం కాట్రగడలో లాంఛనంగా ప్రారంభించారు. ఇసుకను పొందుటకు వినియోగదారులు ఆన్లైన్లో http://www.sand.ap.gov.in పోర్టల్ లో బుక్ చేసుకోవాలి. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న వారికి సరఫరా చేయుటకు సిద్ధం చేసారు. వినియోగదారు స్వయంగా లేదా గ్రామ సచివాలయం వద్ద నమోదు చేసుకోవచ్చు. పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి అన్నారు.

కాట్రగడ వద్ద తవ్వకాలు చేపడుతూ ఇసుక నిలువ యర్డుని ఏర్పాటు చేశారు. కాట్రగడ్డ వద్ద 1,05,300 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యంగా ఉంది. ఇసుకను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతోంది. అయితే ఇసుక తవ్వకాలు, నిర్వహణ తదితర ఖర్చుల కింద 270 రూపాయలుగా అంచనా వేశారు. ఈ మొత్తాన్ని, నిర్దేశిత రవాణా చార్జీలు చెల్లించి ఇసుకను ఉచితంగా తీసుకువెళ్లవచ్చు.

జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక అవసరం ఉన్నవాళ్లు ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకోవాలని చెప్పారు. ఇసుక పొందుటకు కేవలం తవ్వకాలు, నిర్వహణ, రవాణా చార్జీలు మాత్రమే భరించాలని ఆయన స్పష్టం చేశారు. కేవలం నమోదు చేసుకున్న వాహనాలు మాత్రమే అనుమతించడం జరుగుతుందని, ఇతర వాహనాలను అనుమతించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఇసుక నిర్వహణ చేయడం జరుగుతుందని, ఆ మేరకు అందరూ చర్యలు చేపట్టాలని అన్నారు. సొంత ఇంటి నిర్మాణానికి ఇసుకను ఎద్దుల బండితో తీసుకు వెళ్ళవచ్చని ఆయన సూచించారు. జిల్లాలో ప్రభుత్వ గృహ నిర్మాణ పనులకు ఇసుకను వినియోగించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా వాసులు తమ అవసరాలకు పోర్టల్ లో బుక్ చేసుకోవాలని కోరారు. వినియోగ దారులు చెల్లించాల్సిన ఖర్చులు, రవాణా ఖర్చులు ఆయన తెలిపారు. వాటి వివరాలు

## భద్రాచలం ఆలయ ప్రధానార్చకుడు, అర్చకుడిపై గృహ హింస కేసు

భద్రాచలం, : శాఖాపరమైన చర్యల్లో భాగంగా భద్రాచలం ఆలయ ప్రధానార్చకుడు పొడిచేటి సీతారామానుజాచార్యులు, ఆయన దత్తపుత్రుడు, ఆలయ అర్చకుడైన పొడిచేటి తిరుమల వెంకట సీతారాంలను సస్పెండ్ చేసినట్లు ఈవో రమాదేవి బుధవారం సాయంత్రం ప్రకటించారు. సీతారామానుజాచార్యులు కోడలు, వెంకట సీతారాం భార్య... వీరిద్దరిపై వరకట్నం, లైంగిక వేధింపుల అభియోగాలతో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఆ కేసు వివరాలను అర్చకులిద్దరూ దాచిపెట్టడంతో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశం మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం ఇవీ వివరాలు... సీతారామానుజాచార్యులుకు కుమార్తెలు ఉన్నారు. కుమారులు కలగలేదు. ఆయన తనకు తెలిసిన కుటుంబానికి చెందిన సీతారాంను కొన్నేళ్ల కిందట దత్తత తీసుకున్నారు. సీతారాం వివాహం తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన యువతితో 2019లో జరిగింది. కొన్ని నెలలకే సీతారాం భార్యకు వేధింపులు మొదలయ్యాయి. అత్త, ఆడపడుచులు, వారి కుటుంబ సభ్యులు రూ.10 లక్షల వరకట్నం తేవాలని వేధించేవారు. ఇదే క్రమంలో మామ సీతారామానుజాచార్యులు ఆమెపై లైంగిక వేధింపులు ఆరంభించాడు. బాధితురాలు తన భర్తకు గోడు వెళ్లబోసుకోగా... అతనూ తన తండ్రికే అనుకూలంగా మాట్లాడి... భార్యతోనే తండ్రికి క్షమాపణ చెప్పించాడు. ఆ తర్వాత నుంచి సీతారామానుజాచార్యులు మరింత రెచ్చిపోయి తనకు ఆస్తులు బాగా ఉన్నాయని.. తన పోలికలతో ఒక బాబు కావాలని ఆమెపై ఒత్తిడి చేశాడు. దీంతో బాధితురాలు ఆగస్టులో తాడేపల్లిగూడెం పోలీసులను ఆశ్రయించడంతో అదే నెల 14న కేసు నమోదైంది. దీంతో తండ్రీకొడుకులను దేవాదాయశాఖ అధికారులు సస్పెండ్ చేశారు.

## విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం తోటపాలెం జట్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిమన బడి-మన తోటలి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన పెంచడం కోసమే మన బడి- మన తోట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చదువుకునే విద్యార్థులలో అధిక శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని, వారికీ మరింత పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం ఏదో రైస్,కూర పెట్టేస్తున్నాం అనుకోకుండా, ఉపాధ్యాయులు ఖాళీ సమయాల్లో స్కూల్ ఆవరణలో విద్యార్థులతో ఆకు కూరలు, కూరగాయలు పండించడం నేర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పండించిన సేంద్రియ ఆకుకూరలు, కూరగాయాల్లో అధిక పోషకాలు ఉంటాయని వాటిని పిల్లలకు అందించడం వల్ల పిల్లల్లో హిమోగ్లోబిన్ పెరిగి, రక్తహీనత తగ్గుతుందని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయులు కూడా కొత్త కొత్త విషయాలను సేకరించి వాటిపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం కోసమే తోటపాలెం జట్టు ట్రస్ట్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలకు స్కూల్ లలో ప్రకృతి వ్యవసాయం అలవాటు చేయడం వల్ల పిల్లలు వారి ఇంటి వద్ద కూడా కూరగాయలు పెంచడానికి ఆసక్తి చూపుతారని తెలిపారు. అందువల్ల మొక్క నాటే విధానం, వేర్లు, మొక్క పెరగడానికి పురుగు ఎలా వృద్ధి చెందుతుందనే అవగాహన, ఆసక్తి పిల్లల్లో పెరుగుతాయని కలెక్టర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసేవారికి ప్రభుత్వం ప్రోత్సహకాలు కల్పిస్తోందని చెప్పారు. ప్రకృతితో కలిసి జీవించడం ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు.

అనంతరం మన బడి - మన తోట ప్రకృతి వ్యవసాయ గీతాల పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం శ్రీ పి. దినేష్ రెడ్డి గారు, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ, ప్రకృతి వ్యవసాయ రీజనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వి. కృష్ణారావు, పి. షణ్ముఖ రావు, ప్రకృతి వ్యవసాయ మోడల్ మండల రీజనల్ కో ఆర్డినేటర్ కే. రమాప్రభ, విశ్రాంత ఉపాధ్యాయులు పి.ఎస్.ప్రకాశరావు గారు, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్,రచయితలు, ఉపాధ్యాయులు,జట్టు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

**విజయనగరం:** రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలతో రూపొందించి విడుదల చేయనున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌పై జిల్లా స్థాయిలో వివిధ వర్గాల వారితో చర్చించి వారి అభిప్రాయాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామ పంచాయతీ, మండల, మునిసిపాలిటీ, జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లను రూపొందించడం జరుగుతోందన్నారు. వీటిపై సెప్టెంబరు 21 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు ఆయా జిల్లాల్లో ప్రజా ప్రతినిదులు, పారిశ్రామిక, వాణిజ్య, రైతు సంఘాలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నవంబరు 1వ తేదీన స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించారు. సెప్టెంబరు 30 నాటికి మండల స్థాయిలో, అక్టోబరు 15 నాటికి జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం కావాలని సి.ఎస్. చెప్పారు. ప్రతి జిల్లాకు అభివృద్ధికి అనుకూలమైన అంశాలను గుర్తించి వాటి ఆధారంగా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలన్నారు.



విజన్ డాక్యుమెంట్ అమలులో భాగంగా ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళికపై కూడా చర్చించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ శాఖ వారీగా భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాల సాధనపై కార్యాచరణ ప్రణాళిక వుండాలన్నారు. ముఖ్యంగా తీరప్రాంత జిల్లాల్లో మత్స్య పరిశ్రమ ద్వారా వృద్ధికి గల అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. బ్లూ ఓషన్ ఎకానమీలో భాగంగా సముద్రంలో లభించే వనరులను వినియోగించుకొని అభివృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవలసి వుందన్నారు.

కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాడేరులో విద్యార్థులకు సికిల్ సెల్,అనీమియా నిర్ధారణ పరీక్షలు



**పాడేరు:** గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు పరిధి ఏ.పి.ఆర్ స్కూల్ (బాలికలు) తలారిసింగి, పాడేరులో వైద్య శిబిరం ఏర్పాటుచేసి విద్యార్థినులకు సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ పరీక్షలను నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాష గారు తెలియజేసారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారు మరియు ఐ.టి.డి.ఏ పాడేరు వారి ఆదేశానుసారం జిల్లా పరిధిలో ఉన్న హాస్టల్స్ మరియు స్కూల్ లలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుచున్నదని, ఇటీవల రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థినులను గుర్తించి గమ్మిస్ మాత్రలను అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేసారు. ఈరోజు నిర్వహించిన స్కూల్ వైద్య శిబిరం ద్వారా 85 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది వీరిలో జ్వరలక్షణాలు గల 9 మందికి రక్త పూతలు నిర్వహించి సాధారణ జ్వరాలుగా గుర్తించి మందులను ఇవ్వడంజరిగింది రక్తహీనతతో ఉన్న వారికి సికిల్ సెల్ అనీమియా టెస్టులను నిర్వహించడం జరిగిందని తెలియజేసారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని వ్యాధులు వ్యాప్తి చెందినప్పుడు వైద్య సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమాల్ భాషా గారు, ఏ.పి.ఆర్. స్కూల్ పాడేరు ప్రిన్సిపాల్ గణేష్, టీచర్స్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, బి.లక్ష్మణ్, హెచ్.వి వి.వి.యల్ పాత్రో, ఏ.ఎన్.ఎం కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ నాగరాజు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహముమ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి

**విజ.యనగరం :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే.విజయ కల్యాణి గారు విజయనగరం కాటవీధిలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహం మరియు బాబామెట్ట లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహమును ఆకస్మికముగా సందర్శించి తనిఖీ చేసినారు. కాటవీధిలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేవని తలుపులు సరిగ్గా లేవని గుర్తించారు. భవనము శిథిలావస్థకు చేరుకున్నట్లు గమనించారు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు భవనము వర్షానికి లీక్ అవుతున్నట్లు వార్డెన్ తెలియజేశారు, బాలురకు నిద్రపోవడానికి తుప్పు పట్టిన ఐరన్ మంచాలు ఉన్నట్లు గమనించారు ఇందుకు సంబంధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ప్రశ్నించగా ఉన్నత అధికారులకు తెలియజేశామని వివరించారు,ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హాస్టల్ వెల్ఫేర్ కు తగిన సూచనలను జారీ చేశారు. తదుపరి బాబా మెట్టలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహమును సందర్శించారు. అక్కడ బాలికలకు సరిపడా బాత్రూములు లేనట్లు గుర్తించారు బాలికలకు అందుతున్న ఆహారము మెనూకు సంబంధించి వివరాలను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పద్మావతి గారిని అడిగి తెలుసుకున్నారు హాస్టల్లో ఉన్న బాలికలతో మాట్లాడి వారికి సరియైన సదుపాయాలు,వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా వారిని అడిగి తెలుసుకున్నారు.బాలికల వసతి గృహంలో మరుగుదొడ్లు



ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.హాస్టల్ అద్దె గృహంలో ఉంటున్నట్టు తెలుసుకున్నారు దీనికి సంబంధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కు తగిన సూచనలు ఇచ్చారు మెనూ ప్రకారము బాలికలకు ఆహారము అందుతున్నదా లేదా అని బాలికలను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా అసౌకర్యాలు ఇబ్బందులు ఉన్న యెడల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు నేరుగా లేదా టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించవచ్చునని తెలియజేశారు రెండు హాస్టల్లో ఉన్న వంట గదులను పరిశీలించారు హాస్టల్లో ఉన్న అసౌకర్యాలు ఇబ్బందులను గూర్చి న్యాయ సేవ అధికార సంస్థ సంప్రదించవచ్చని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎప్పుడు మీకు తోడుగా ఉంటుందని తెలియజేశారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

